పశువుల దొంగల కలకలం

మంచిర్యాల అర్బన్, జనవరి 5 : మంచిర్యాల జిల్లా కేంద్రంలో పశువుల దొంగల దొంగతనం కలకలం రేపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక చున్నంబట్టి వాడలోని గణేశ్‌నగర్‌లో శనివారం అర్ధరాత్రి తర్వాత సుమారు 2 గంటల సమయంలో పశువుల దొంగిలించేందుకు నలుగురు నంబర్ లేని ట్రాలీని తీసుకువచ్చారు. మల్లంపల్లి పోశయ్యకు చెందిన పశువులను అదులో ఎక్కించుకున్నారు. అలాగే రోడ్డు మీద ఉన్న మరో పశువును ఎక్కించే ప్రయత్నంలో శబ్దాన్ని గుర్తించి స్థానికుడు జెట్టి వెంకన్న బయటకు వచ్చిచూశాడు. చుట్టుపక్కల వారిని పిలువగా, ఆ దొంగలు వెంకన్నపై దాడిచేసేందుకు యత్నించారు. అతను గట్టిగా కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చేసరికి పశువులు, తాళ్లను అక్కడే విడిచిపెట్టి పారిపోయారు. జిల్లా కేంద్రంలో ఓ వైపు ఇళ్లల్లో దొంగతనాలు.., మరోవైపు పశువుల దొంగతనాలు ఇలా వరుస ఘటనలో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు దొంగతనాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ సంఘటనపై మంచిర్యాల పట్టణ సీఐ ప్రమోద్‌రావును వివరణ కోరగా, రాత్రి డయల్ 100కు కాల్ వచ్చిందని, సంఘటనా స్థలానికి బ్లూకోల్ట్ సిబ్బందిని పంపించామని తెలిపారు. స్థానికుల నుంచి వివరాలు తెలుసుకున్నామని, చుట్టుపక్కల పరిశీలించగా ఎవరూ కనిపించలేదని పేర్కొన్నారు. ఈ ఘటన పై ఎవరూ ఫిర్యాదు చేయలేదని వివరించారు.

యోగా చాంపియన్‌కు సన్మానం



యోగా చాంపియన్ రమేశ్‌ను సన్మానిస్తున్న సభ్యులు

మందమర్రి, జనవరి 5 : బెల్లంపల్లి పట్టణంలోని పద్మశాలీ భవన్‌లో గత డిసెంబర్ 29న ఇండియా యోగా స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి యోగా చాంపియన్ షిప్‌లో ప్రతిభ చూపిన మందమర్రి పట్టణానికి చెందిన కొంపెల్లి రమేశ్‌ను శ్రీవచ సేవా సంస్థ సభ్యులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఆయన స్వగృహంలో కలిసిన సచ్ఛంద సంస్థ సభ్యులు, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీవచ సేవా సంస్థ అధ్యక్షుడు ఉప్పలంచి చంద్రశేఖర్, సభ్యులు దాసరి శ్రీకాంత్, మాచర్ల వెంకటస్వామి, తుంగపిండి సాగర్, కిషోర్, ఎండీ జావీద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ నూతన కార్యవర్గం



నూతనంగా ఎన్నికైన వాసవీ క్లబ్ కార్యవర్గం

తాండూర్, జనవరి 5 : వాసవీ క్లబ్ తాండూర్ మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు క్లబ్ డిస్ట్రిక్ట్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ కేశెట్టి సంతోష్ కుమార్ తెలిపారు. అధ్యక్షుడిగా మైలారపు మధుసూదన్, కార్యదర్శిగా కాసనగొట్టు మణికృష్ణ, కోశాధికారిగా రాచకొండ మహేశ్ ఎన్నికైనట్లు పేర్కొన్నారు. కాగా, పెద్దపల్లి జిల్లా మంథని మండల కేంద్రంలోని నృసింహ శివ కిరణ్ గార్డెన్స్‌లో ఆదివారం వాసవీ క్లబ్స్ వీ 107 ఏ జిల్లా ప్రమాణ స్వీకారంలో భాగంగా తాండూర్ మండల కార్యవర్గ ప్రమాణస్వీకారం చేపట్టారు. ముఖ్యఅతిథులుగా అంతర్జాతీయ వాసవీ క్లబ్ అడ్మినిస్ట్రేషన్ ప్రధాన కార్యదర్శి గార్లపాటి శ్రీనివాస్, జిల్లా గవర్నర్ ఇల్లందుల కిషోర్, కోశాధికారి వేణుగోపాల్, జిల్లా జాయింట్ సెక్రెటరీ శ్రీకాంత్, జిల్లా నాయకులు కాసం భాస్కర్, మైలారపు అక్షయ, తరుణి, తదితరులు పాల్గొన్నారు.

అడ్వకేట్లు, పోలీసులు స్నేహపూర్వకంగా ఉండాలి

పోలీస్ జట్టు కేప్టెన్ ఏసీపీకి ట్రోఫీ అందిస్తున్న జడ్జి ముఖేష్

బెల్లంపల్లి, జనవరి 5 : సమాజానికి దిశా నిర్దేశంగా ఉండే అడ్వకేట్లు, పోలీసులు ఎల్లప్పుడూ స్నేహపూర్వకంగా ఉండాలని బెల్లంపల్లి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి జే ముఖేష్, ఏసీపీ రవికుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని ఏఎంసీ క్రీడా మైదానంలో ఆదివారం జ్యుడీషియల్, పోలీసుల జట్ల మధ్య స్నేహ పూర్వక క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. జ్యుడీషియల్ జట్టుకు ముఖేష్ కేప్టెన్‌గా వ్యవహరించగా, అడ్వకేట్లు చిప్ప మనోహర్, చేను రవి, మాదిరి రాకేశ్, అనిల్, సుధాకర్, రాజు, జుబైర్, సందీప్, అహ్మద్, సతీశ్, రాజేశ్, ఆదిత్య, పోలీసు జట్టుకు కేప్టెన్‌గా ఏసీపీ రవికుమార్ వ్యవహరించగా, బెల్లంపల్లి రూరల్, వన్‌టౌన్, తాండూర్ సీఐలు అజ్జలుద్దీన్, దేవయ్య, కుమారస్వామి, బెల్లంపల్లి డివిజన్‌లోని ఎస్ఐలు పాల్గొన్నారు. ఈ మ్యాచ్‌లో పోలీసుల జట్టు విజయం సాధించింది. జడ్జి ముఖేష్ ట్రోఫీని అందించారు.

ముగ్గుల పోటీలు

మంచిర్యాల అర్బన్ : ముగ్గులు వేస్తున్న మహిళలు

మంచిర్యాల అర్బన్, జనవరి 5 : సంక్రాంతి సందర్భంగా పద్మనాయక (వెలమ) సంక్షేమ మండలి ఆధ్వర్యంలో ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని, ముగ్గులు వేశారు. గెలుపొందిన మహిళలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మెట్టుపల్లి కిషన్ రావు, ప్రధాన కార్యదర్శి మల్రాజు రామారావు, కోశాధికారి సత్యనారాయణ, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నస్పూర్, జనవరి 5 : జిల్లా కేంద్రంలోని ఎస్సీ పోస్ట్‌మెట్రిక్ బాలికల హాస్టల్‌లో విద్యార్థినులకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఇందులో హర్షిని(ప్రథమ), సాయిప్రసన్న(ద్వితీయ) గెలుపొందారు. విజేతలకు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అభినవ్ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ ఇన్‌చార్జి చందన, ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ ఆకాంక్ష, హరిప్రియ, శ్రావణి, జయప్రకాశ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

నస్పూర్ : ముగ్గులు వేస్తున్న ఎస్సీ పోస్ట్‌మెట్రిక్ హాస్టల్ విద్యార్థినులు

కాగజ్‌నగర్ పట్టణంలోని పెట్రోల్ పంపు ఏరియాలో గల ఇరుకు వంతెన

❖ ఇరుకు వంతెన.. ఇక అంతేనా!

కాగజ్‌నగర్ పట్టణంలోని పెట్రోల్ పంపు ఏరియాలో గల ఇరుకు వంతెనతో ప్రజలకు తిప్పలు తప్పడం లేదు. ఇరవై ఏళ్ల క్రితం నిర్మించగా, ప్రసుతం ప్రజలకు అసౌకర్యంగా మారింది. అప్పటి జనాభా ఆధారంగా వినియోగంలోకి వచ్చిన ఈ బ్రిడ్జిపై నుంచి రెండు వాహనాలు ఒకేసారి దాటలేని పరిస్థితి దాపురించింది. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం కావడంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఈ వంతెన ప్రాంతంలో రెండు ప్రైవేటు కళాశాలలు కూడా ఉన్నాయి. విద్యార్థులు ఈ మార్గం గుండానే నిత్యం కళాశాలకు వెళ్లివస్తుంటారు. ప్రమాదం జరుగకముందే దీనిని తొలగించి, నూతన వంతెన నిర్మించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

- కాగజ్‌నగర్, జనవరి 5

ఆదిలాపేట్‌లో రోడ్డుపై ఏర్పడిన గుంతలు

❖ రోడ్డుపై గుంతలు.. ప్రజలకు ఇబ్బందులు

మందమర్రి మండలం ఆదిలాపేట్ పంచాయతీ పరిధి పొన్నారం వెళ్లే మార్గంలో రోడ్డు.. గుంతలు ఏర్పడి ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. మిషన్ భగీరథ ట్యాంక్‌లోకి నీటిని సరఫరా చేసే పైపు లేకేజీతో చుట్టు పక్కల నీరు నిలిచి మడుగులా తయారైంది. అందులో నీరు ఎక్కువై రోడ్డుపై నిలుస్తున్నది. దీంతో పెద్ద గుంతగా మారి, వాహనదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నది. అదే మడుగులో పెద్ద మొత్తంలో పిచ్చి మొక్కలు మొలిచి, విషపురుగులు తిరుగుతున్నాయని ప్రజలు, వాహనదారులు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, వాటర్ ట్యాంకు వద్ద లీకేజీ ఆపాలని, రోడ్డుపై ఏర్పడిన గుంతను పూడ్చాలని వాహనదారులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.

- మందమర్రిరూరల్, జనవరి 5

ఎమ్మెల్సీ కవిత జిల్లా పర్యటనను విజయవంతం చేయండి



రెబ్బెన : మాట్లాడుతున్న టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజు శ్రీనివాసరావు

వాంకిడి : మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ అజయ్‌కుమార్

రెబ్బెన, జనవరి 5 : నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పర్యటనను విజయవంతం చేయాలని టీబీజీకేఎస్, బీఆర్ఎస్ కార్యకర్తలకు, నాయకులకు టీబీజీకేఎస్ బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజు శ్రీనివాసరావు, పీఏసీఎస్ చైర్మన్ కార్నాథం సంజీవ్‌కుమార్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోటు శ్రీధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని గోలేటి, రెబ్బెనలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశాల్లో వారు మాట్లాడారు. కల్వకుంట్ల కవితకు మండలంలో బైక్ ర్యాలీతో స్వాగతం పలికి, గోలేటిలో ఏర్పాటు చేసి కార్యక్రమంలో పాల్గొనున్న తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో సింగరేణి కార్మికులకు అందించిన సంక్షేమ పథకాల అమలు తీరుపై ఆమె మాట్లాడటంతో పాటు, గత ఎన్నికల్లో సర్కారు ఇచ్చిన హామీలు, గుర్తింపు కార్మిక సంఘం ఇచ్చిన హామీలు, ఇతర సమస్యలపై కార్మికులతో చర్చిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ

సిర్పూర్ (యూ) : ఎస్ఐని సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

లక్ష్మి, బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి హాజరుకానున్నట్లు చెప్పారు. బెల్లంపల్లి ఏరియా, రెబ్బెన మండలంలోని టీబీజీకేఎస్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ అజ్మీరా బాబురావ్, మాజీ ఎంపీటీసీ కడతల మల్లయ్య, మాజీ ఏఎంసీ ఉపాధ్యక్షురాలు కుందారపు శంకరమ్మ, మాజీ ఉప సర్పంచ్ బొమ్మినేని శ్రీధర్, మాజీ కోఆప్షన్ మెంబర్ జౌరుద్దీన్, నాయకులు మాంతు సమ్మయ్య, బొంగు వెంకటేశ్, అక్కేవార్ దయాకర్, పందిర్ల మధునయ్య, అన్నపూర్ణ మురళీగౌడ్, దుర్గం భరద్వాజ్, దామోదర్, వెయిగండ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వాంకిడిలో పర్యటన..

వాంకిడి, జనవరి 5 : వాంకిడి మండలానికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రానున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ అజయ్‌కు మార్ తెలిపారు. మండలంలోని ధాబా గ్రామానికి చెందిన విద్యార్థిని శైలజ కుటుంబానిన పరామర్శించనున్నట్లు పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై, స్వాగత ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. ఆయన వెంట వాంకిడి మాజీ సర్పంచ్ బండే తుకారాం, పీఏసీఎస్ చైర్మన్ జబోరే పెంటు, మాజీ సర్పంచ్ సయ్యద్ ఆయూబ్, పీ వినోద్, బండే బలేశ్, కే వినోద్ తదితరులున్నారు.

బైక్ ర్యాలీకి సహకరించాలి..

సిర్పూర్(యూ), జనవరి 5 : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాక సందర్భంగా కార్యకర్తలు నిర్వహిస్తున్న బైక్ ర్యాలీకి సహకరించాలని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు తొడసం ధర్మారావ్ కోరారు. ఈ మేరకు పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రామకృష్ణను మార్యద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. కల్వకుంట్ల కవిత జిల్లాకు వస్తున్న సందర్భంగా మండలంలోని పదిహేను గ్రామ పంచాయతీల నుంచి గ్రామానికి 10 చొప్పున మొత్తం 150 బైక్‌లతో ర్యాలీగా వెళ్లనున్నట్లు తెలిపారు. కాగా పోలీసుల సహకారం ఉండాలని కోరారు. ఎస్ఐ మాట్లాడుతూ.. ఇబ్బందులకు గురికాకుండా శాంతియుతంగా ర్యాలీ తీయాలని సూచించారు. పార్టీ నాయకులు కోవ నాందేవ్, పెండోర్ అర్జు పాల్గొన్నారు.

ఎత్తిపోతలతో ఆయకట్టు సస్యశ్యామలం

తానిమడుగు డెలివరిపాయింట్ వద్ద పూజ చేస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్, ఎమ్మెల్యే

దండేపల్లి, జనవరి 5 : గూడెం సత్యనారాయణస్వామి ఎత్తిపోతల పథకంతో కడెం ఆయకట్టు చివరి భూములు సస్యశ్యామలంగా మారుతున్నాయని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్, ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు పేర్కొన్నారు. ఎత్తిపోతల నీటి విడుదల సందర్భంగా మండలంలోని తానిమడుగు సమీపంలోని డెలివరీ పాయింట్ వద్ద ఆదివారం పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ఎత్తిపోతల పథకంతో ఆయకట్టు చివరి రైతులకు సాగునీటి కష్టాలు తీరిపోయాయన్నారు. డీ-30 నుంచి 42 వరకు ఎత్తిపోతల పథకం నీటిని అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. రైతులు సాధ్యమైనంత వరకు ఆరుతడి పంటలు మాత్రమే వేసుకోవాలని సూచించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి ప్రేంచంద్, వైస్ చైర్మన్ ఆరీఫ్, మాజీ ఎంపీపీలు గడ్డం శ్రీనివాస్, జాబు కాంతారావు, అక్కల శకుంతల, మాజీ జడ్పీటీసీ గడ్డం నాగారాణి-త్రిమూర్తి, సీఈ బద్రి నారాయణ, ఎస్ఈ రవీందర్, డీఈఈలు దశరథ్, వెంకటేశ్వర్, జేఈలు జాకీర్, శ్రీధర్, సంజీవ్, రాజేందర్, కీర్తి, శంకర్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

దండేపల్లి(లక్షెట్టిపేట), జనవరి 5 : లక్షెట్టిపేట పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న దవాఖాన భవన నిర్మాణ పనులను కలెక్టర్, ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ నెలాఖరుకల్లా నిర్మాణం పూర్తి చేసి అప్పగించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. నాణ్యత పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చల్లా నాగభూషణం, నాయకులు షాహిద్, త్రిమూర్తి, రమేశ్, గోపె చిన్న రమేశ్, కాంతయ్య, చంద్రమౌళి, మోహన్, లచ్చన్న, రాజు, ఆమీర్, శ్రీధర్ పాల్గొన్నారు.

హాజీపూర్, జనవరి 5 : గుడిపేట పునరావాస కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న కేంద్రీయ విశ్వవిద్యాలయ భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. పనుల నాణ్యత, సాగుతున్న పనుల వివరాలపై ఆరా తీశారు. తహసీల్దార్ శ్రీనివాస్‌రావ్ దేశ్‌పాండే, నాయకులు పాల్గొన్నారు.

ధ్యానంతోనే ప్రశాంతత

దండేపల్లి, జనవరి 5 : ధ్యానంతోనే ఒత్తిడి తగ్గి జీవనం ప్రశాంతంగా సాగుతుందని హార్ట్‌ఫుల్‌నెస్ ధ్యాన కేంద్రం జోనల్ కోఆర్డినేటర్ సతీశ్ శ్రీహరి అన్నారు. దండేపల్లి మండల కేంద్రంలో ఆదివారం హార్ట్‌ఫుల్ సంస్థ ఆధ్వర్యంలో ధ్యానంపై అవగాహన కల్పించారు. స్థానికులతో ధ్యానం చేయించారు. నిత్య జీవితంలో ఎన్నో ఒత్తిళ్లకు లోనవుతామని, ధ్యానం చేస్తే ప్రశాంతంగా ఉండటంతో పాటు జీవన విధానాన్ని అన్ని విధాలా మెరుగుపర్చుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు శ్రీనివాస్, నరేశ్, జాబు కాంతారావు, కొండు జనార్ధన్, రమేశ్ తదితరులున్నారు.

మాట్లాడుతున్న జోనల్ కోఆర్డినేటర్ సతీశ్ శ్రీహరి

శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- లక్షెట్టిపేట కోర్టు జడ్జి మహ్మద్ అసదుల్లా షరీఫ్

మాట్లాడుతున్న లక్షెట్టిపేట కోర్టు జడ్జి మహ్మద్ అసదుల్లా షరీఫ్

జన్నారం, జనవరి 5 : ఉచిత వైద్య శిబిరాలను గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లక్షెట్టిపేట కోర్టు జడ్జి మహ్మద్ అసదుల్లా షరీఫ్ సూచించారు. మండల కేంద్రంలోని కరిమల కళాశాల ఆవరణలో ఆదివారం రాఘవేంద్ర హైస్కూల్, మంచిర్యాలకు చెందిన మెడిలైఫ్ దవాఖాన ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇలాంటి శిబిరాలను నిరంతరం కొనసాగించి, ప్రజలు అరోగ్యంగా ఉండేలా చూడాలని నిర్వాహకులకు సూచించారు. 29 గ్రామాలకు చెందిని 3 వేల మంది ప్రజలు అరోగ్య పరీక్షలు చేయించుకొని, ఉచితంగా మందులను పొందారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్, ఆదిలాబాద్ ఎంపీ నగేశ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, మెడిలైఫ్ దవాఖాన వైద్యులు పాల్గొన్నారు.

శ్రావణ్‌కుమార్‌కు బహుజన సాహిత్య అవార్డు

అవార్డు అందుకుంటున్న దాసరి శ్రావణ్ కుమార్

మందమర్రి, జనవరి 5: మందమర్రి పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్ దాసరి శ్రావణ్ కుమార్‌కు గుర్తింపు లభించింది. విధులు నిర్వహిస్తూనే పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ అందిస్తున్న సేవలను బహుజన సాహిత్య అకాడమీ గుర్తించింది. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం నిర్వహించిన ఎనిమిదో తెలంగాణ స్టేట్ కాన్ఫరెన్స్‌లో అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లాల రాధాకృష్ణ శ్రావణ్ కుమార్‌కు అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ.. యేటా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సాహిత్యాన్ని ముందుకు తీసుళ్లేందుకు కృషిచేస్తున్న వారితో పాటు, పలు రంగాల్లో స్వచ్ఛంద సేవలందిస్తున్న వారిని గుర్తించి అవార్డులు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ గౌతమ్, రాష్ట్ర కమిటీ సభ్యుడు బడే వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

వెజ్ బిర్యానీలో చికెన్ బోన్

వెజ్ బిర్యానీలో వచ్చిన చికెన్ బోన్

కాగజ్‌నగర్, జనవరి 5 : కాగజ్‌నగర్ పట్టణం రాజీవ్ గాంధీ చౌరస్తాలోని న్యూ స్వాగత్ హోటల్‌లో యువకులు తింటున్న వెజ్ బిర్యానీలో చికెన్ బోన్ రావడంతో రాద్ధాంతం జరిగింది. కొందరు శాఖాహారం తినే యువకులు న్యూ స్వాగత్ హోటల్‌లో ఆదివారం వెజ్ బిర్యాని తీసుకున్నారు. తింటుండగా, చికెన్ బోన్ కనిపించడంతో సదరు యువకులు యాజమానిని ప్రశ్నించారు. నిర్లక్ష్యంగా సమధానం చెప్పడంతో అసహనం వ్యక్తం చేశారు. హోటళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లపై సంబంధీత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యహరిస్తున్నారని యువకులు ఆరోపించారు.

పెటా మంచిర్యాల జిల్లా కార్యవర్గం

నస్పూర్, జనవరి 5 : మంచిర్యాలలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం పెటా టీఎస్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తిగౌడ్, నల్గొండ, రాజన్న సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు చంద్రయ్య, డేవిడ్ సమక్షంలో గౌరవాధ్యక్షుడిగా రోసి వరకుమారి, అధ్యక్షులుగా రేణి రాజయ్య, ప్రధాన కార్యదర్శిగా బెల్లం శ్రీనివాస్, కోశాధికారిగా విజయ్‌చంద్రరావును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు మీనా రెడ్డి, యాకూబ్, ఉమా మహేశ్వరి, లింగయ్య, మంజుల, శీను, జాహ్నవి, తదితరులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

కౌటాల, జనవరి 5 : మండలంలోని బోదంపల్లి గ్రామానికి చెందిన యువకుడు కార్నె వెంకటేశ్ శనివారం సాయంత్రం తన ఇంటి వద్ద పురుగుల మందు తాగుతూ సెల్ఫీ వీడియో తీసుకున్నాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వెంకటేశ్ అదే గ్రామానికి చెందిన ఓ యువతిని ప్రేమించాడు. పెళ్లి విషయమై, యువతి తల్లిదండ్రులు నిరాకరించారు. దీంతో మనస్థాపానికి గురైన వెంకటేశ్ పురుగుల మందు తాగుతూ సెల్ఫీ వీడియో తీసుకున్నాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కౌటాల దవాఖానకు అక్కడి నుంచి ఈజ్‌గాంలోని ప్రైవేటు దవాఖానకు తరలించారు. ఈ విషయంపై పోలీసులను సంప్రదించగా, సమాచారం తెలియలేదు.

అకాడమీతో క్రీడల్లో రాణింపు

బెల్లంపల్లి, జనవరి 5 : క్రికెట్ అకాడమీతో క్రీడాకారులు మరింతగా రాణించవచ్చని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ అన్నారు. మురళీ మెమోరియల్ క్రికెట్ అకాడమీలో ఆదివారం మొదటి బ్యాచ్ శిక్షణను ఆయన ప్రారంభించి, మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, టీ పీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామితో కలిసి మాట్లాడారు. బెల్లంపల్లిలో క్రికెట్ అకాడమీ ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. క్రికెట్ అకాడమీకి తన వంతు సహాయసహకారాలు అందిస్తామని తెలిపారు. మొదటి బ్యాచ్‌లో 15 మంది శిక్షణలో పాల్గొనున్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ నిర్వాహకులు వెంకటేశ్వర్లు, నర్సింగ్, రాజేశ్, శ్రీధర్, రాజమల్లు, పాల్గొన్నారు.

7, 8 తేదీల్లో పత్తికొనుగోళ్ల నిలిపివేత

జైనూర్, జనవరి 5 : సీసీఐ ఆధ్వర్యంలో జైనూర్‌లోని జిన్నింగ్ మిల్లులో కొనసాగుతున్న పత్తి కొనుగోళ్లను 7, 8వ తేదీల్లో నిలిపివేస్తున్నట్లు వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి ఇర్ఫాన్ అహ్మద్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పత్తి జిన్నింగ్ మిల్లులో అధిక నిల్వల కారణంగా రెండురోజుల పాటు కొనుగోళ్లు నిలిపివేస్తున్నామని, రైతులు సహకరించాలని కోరారు.

'అమ్మ ఒడి' అన్నదానం

బెల్లంపల్లి, జనవరి 5 : అమ్మ ఒడి ఎన్జీవో అన్నదాత ప్రాజెక్ట్, టెక్నోడాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం బెల్లంపల్లి కాంటా చౌరస్తా వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాత బండి అనురాధ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహకారంతో నిరుపేదలు, బాటసారులు, యాచకులు, చిరువ్యాపారులకు భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ జిల్లా బ్రాంచ్ మేనేజర్ హనుమాండ్ల మధూకర్, సభ్యులు హనుమాండ్ల సువర్ణ, మల్లక్క, సిద్దమల్ల రఘు, బొమ్మెకంటి బాలకృష్ణ, లెంకల శ్రావణ్‌కుమార్, కాపురపు కిరణ్, రేగుశెట్టి సురేశ్, యూసఫ్ లింగమూర్తి, దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు

హాజీపూర్, జనవరి 5 : మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావుకు తెలంగాణ నాన్ గెజిటెడ్ (టీఎన్జీవో) ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరితో పాటు జిల్లా నాయకులు ఆదివారం పుష్పగుచ్ఛం అందించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వారిలో జిల్లా కార్యదర్శి పొన్న మల్లయ్య, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతి, సంయుక్త కార్యదర్శి సునీత, అర్గనైజింగ్ సెక్రటరీ బొడ్డు శ్రావణ్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'హెచ్ఎంతో విద్యార్థి కాళ్లు మొక్కించడం నీచం'

నస్పూర్, జనవరి 5 : రంగారెడ్డి జిల్లా తుక్కుగూడెంలో డిసెంబర్ 21న ఓ పాఠశాల హెచ్ఎంతో విద్యార్థి కాళ్లు మొక్కించడం నీచమైన చర్య అని కేవీపీఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు దుర్కె మోహన్, టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి రాజవేణు, సామాజిక న్యాయవేదిక జిల్లా కన్వీనర్ రంగు రాజేశం పేర్కొన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ దళిత ప్రధానోపాధ్యాయుడు రాములుపై 50 మంది మతోన్మాద దుండగులు దాడి చేయడం కిరాతక చర్య మండిపడ్డ